


మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్,



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 54 | కర్నూలు | బుధవారం ఏప్రిల్ 01 2026

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi




# నేడు పార్లమెంట్ ముందుకు అమరావతి బిల్లు

### ఇక శాశ్వత రాజధానిగా అమరావతి
### ఇది తెలుగువారికి ఎంతో గర్వకారణం
### టిడిపి ఎంపిలు కృష్ణదేవరాయలు, కలిశెట్టి

న్యూఢిల్లీ,మార్చి31(శ్రీచక్ర) రాష్ట్ర ప్రజలకు శాశ్వత రాజధానిగా అమరావతి ఉంటుందని లోక్‌సభలో టీడీపీ ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణదేవ రాయలు వెల్లడించారు. అమరావతి తీర్మానం లోక్‌సభ ఆమోదం తరవాత ఇక ప్రజల రాజధానిగా అమరావతి వెలుగొందుతుందని అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. బుధవారం పార్లమెంట్‌లో అమరావతి చట్టబద్ధత కల్పించే బిల్లును ప్రవేశపెట్టనున్నారని తెలిపారు. ఈ బిల్లు ద్వారా రాజధాని రైతులకి మరింత భరోసా వస్తోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రైతులు నమ్మకంతోనే.. రాజధానికి భూములు ఇచ్చారన్నారు. రాష్ట్రంలోని పరిస్థితులను కేంద్రం అర్థం చేసుకుందని చెప్పారు. గత జగన్ ప్రభుత్వం రాజధానిని అడ్డుకోవాలని చూసిందని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి రాజధానికి 30 వేల ఎకరాలని.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన మాట మార్చారని గుర్తు చేశారు. వైఎస్ జగన్ ఇప్పుడు అసెంబ్లీకి వచ్చినా? రాకున్నా రాష్ట్ర ప్రజలు పట్టించుకోరని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు పేర్కొన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలకు రాజధానిపై అసలు స్పష్టత లేదని విమర్శించారు. రాజధాని అమరావతికి తాము వ్యతిరేకం కాదని వైసీపీకి చెందిన సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పిన విషయాన్ని ఎంపీ లావు గుర్తు చేశారు. వైసీపీ నేతలు ఒక్కొక్కరు ఒక్కో విధంగా రాజధానిపై మాట్లాడుతున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు రైతులకు మాట ఇచ్చారని.. ఇప్పుడు దానిని నిలబెట్టుకున్నారని వివరించారు. ఏపీ పునర్విభజన చట్టంపై తాను పార్లమెంట్‌లో ఇప్పటి వరకు 20 సార్లకు పైగా మాట్లాడానని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు గుర్తు చేశారు. లోక్ సభకు రాజధాని అమరావతి బిల్లు రాబోతుందని.. ఇది ఒక ఆంధ్రుడిగా తనకు గర్వంగా ఉందని విజయనగరం ఎంపీ కె. అప్పలనాయుడు తెలిపారు. అమరావతి రాజధానిగా ఉండాలని 30 వేల ఎకరాల భూములను రైతులు ఇచ్చారని వివరించారు. 2014లో సీఎం చంద్రబాబు నాయుడు పిలుపు ఇస్తే రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చారని చెప్పారు. దేశంలో ఎక్కడ ఇలా జరగలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భూసేకరణ చంద్రబాబు నాయుడు హయాంలోనే జరిగిందని.. రాజధాని సైతం వారి హయంలోనే గుర్తిస్తున్నారని ఎంపీ అప్పలనాయుడు వివరించారు. అమరావతి రాజధాని నిర్మాణంపై వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఎన్నో కుట్రలు చేశారని విమర్శించారు. వైసీపీ నేతలు సైతం రాజధాని నిర్మాణం జరగకుండా అడ్డుకున్నారని పేర్కొన్నారు. ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఇది చెంపపెట్టు అన్నారు. రాజధాని అమరావతిపై జగన్ తన వక్రబుద్ధి చూపించారని చెప్పారు. అమరావతి బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపిందన్నారు. ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతి రూపుదిద్దుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఒంటిమిట్టలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

### నేటి కళ్యాణోత్సవానికి సిఎం చంద్రబాబు దంపతుల రాక

ఒంటిమిట్ట,మార్చి31(శ్రీచక్ర) ఒంటిమిట్టలోని ప్రసిద్ధ కోదండరామ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.ఇందులో భాగంగా ఏప్రిల్ 1 బుధవారం రాత్రి ఒంటిమిట్ట సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ మహోత్సవానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు హాజరవుతారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సీఎం దంపతులు సమర్పించనున్నారు. కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణం, పురవీధులు రంగురంగుల దీపాలు, ప్రకాశవంతమైన ప్రదర్శన బోర్డులతో అలంకరించారు. భక్తుల సౌకర్యార్థం తగిన ఏర్పాట్లు చేయడంతో పాటు, పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. మార్చి 26న అంకురార్పణతో ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఏప్రిల్ 5 వరకు వైభవంగా జరగనున్నాయి. బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శనం చేసుకుంటున్నారు. మంగళవారం ఉదయం మోహిని అలంకారంలో కోదండరాముడు భక్తులకు దర్శనమిస్తున్నాడు. ఇవాళ రాత్రి గరుడ వాహనంపై ఒంటిమిట్ట పురవీధుల్లో స్వామి వారి ఊరేగింపు నిర్వహించనున్నారు.

## టపాసులు పేలుడు ఘటనపై మంత్రి వాసశెట్టి దిగ్భ్రాంతి

### ఘటనపై విచారణకు ఆదేశించిన మంత్రి

అమరావతి,మార్చి31(శ్రీచక్ర) కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో సీజ్ చేసిన టపాసులు పేలిన ఘటనపై ఇన్‌ఛార్జి మంత్రి వాసంశెట్టి సుభాశ్ స్పందిస్తూ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనలో గాయపడిన పోలీసు సిబ్బందికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదానికి గల కారణాలను తక్షణమే తెలుసుకుని పూర్తి స్థాయి విచారణ జరపాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పోలీస్ స్టేషన్లలో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని మంత్రి ఆదేశించారు. సీజ్ చేసిన పేలుడు పదార్థాల నిల్వలో నిర్లక్ష్యం ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి పరిస్థితిపై సమీక్షించారు. ప్రమాదానికి గురైన ప్రాంగణంలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజల్లో ఎలాంటి భయం అవసరం లేదని, పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని మంత్రి స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా ఎస్పీతో మంత్రి వాసంశెట్టి సుభాశ్ ఫోన్లో మాట్లాడి ఎప్పటికప్పుడు పరిస్థితిని తెలుసుకుటున్నారు.



## చంద్రబాబు పట్టుదలతోనే తుంగభద్ర గేట్ల అమరిక

### తుప్పుపట్టిన వాటిస్థానంలో కొత్తవి ఏర్పాటు
### కొత్త గేట్లపై మంత్రి పయ్యావుల వెల్లడి

అమరావతి,మార్చి31(శ్రీచక్ర) : తుంగభద్ర డ్యామ్ గేట్ కొట్టుకుపోతే కళ్లలో నీళ్లు వచ్చాయని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. డ్యామ్ వద్ద నుంచి మీడియాతో మాట్లాడుతూ.. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తే.. రైతుల ప్రయోజనాలు కాపాడాలని ఆదేశించారని తెలిపారు. గేట్లు మొత్తం తుప్పుపట్టాయని.. చేత్తో ముట్టుకుంటే విరిగిపోతున్నాయని అన్నారు. రైతుల ప్రయోజనాలు కాపాడటం కోసం కొత్త గేట్లను అమర్చేందుకు గో ఆల్ అవుట్ అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు వెళ్లాలని సూచించామన్నారు. తుంగభద్ర డ్యామ్ గేట్లు ఉన్నంత పొడవు దేశంలో మరో ప్రాజెక్టుకు లేవన్నారు. ఒక్క సీజన్‌లో రైతుల ప్రయోజనాల కోసం ఇప్పటికే 18 కొత్త గేట్లు అమర్చామని చెప్పారు. భేషజాలకు పోకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు.. కర్ణాటకకు వచ్చి సీఎం సిద్ధరామయ్యతో కాలువ ఆధునీకరణపై చర్చలు జరిపారన్నారు.



రైతుల ప్రయోజనాలు శాశ్వతమని.. అందుకే తుంగభద్ర డ్యామ్ గేట్లతో పాటు చైన్‌లను మార్చుతున్నామని చెప్పారు. ఇప్పటికే 18 గేట్లను అమర్చామని.. మొత్తం 33 గేట్లను అమర్చి కాలువ మీద ఉండే రైతులకు నమ్మకం కలిగిస్తామని అన్నారు. అనంతపురం జిల్లా ప్రజల రుణం తీర్చుకోవడానికి అనునిత్యం పని చేస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన గో ఆల్ అవుట్ స్ఫూర్తితోనే గేట్లను అమర్చగలిగామని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. తుంగభద్ర రిజర్వాయర్ చరిత్రలో ఇది అద్భుత ఘట్టమని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు అన్నారు. పాత తుప్పుపట్టిన గేట్ల స్థానంలో కొత్త గేట్లను అమర్చడం అనేది కాస్త కష్టసాధ్యమైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సారథ్యంలో పూర్తి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో విపక్షం విషపక్షంలా మారిందని.. రాయలసీమ పట్ల చిత్తశుద్ధితో టీడీపీ పనిచేస్తుందని స్పష్టం చేశారు. రాయలసీమకు ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు 20 నెలల్లో 8 వేల కోట్ల రూపాయలు రాయలసీమ ప్రాజెక్టులకు ఖర్చు చేశామని కాలవ శ్రీనివాసులు వెల్లడించారు.

## బాణాసంచా బాధితులకు పరామర్శ

### మెరుగైన వైద్యం అందుతోందని మంత్రి కొల్లు వెల్లడి

అమరావతి,మార్చి31(శ్రీచక్ర) : కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో బాణసంచా ప్రమాద బాధితులను మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శించారు. ఎస్సై, ఇద్దరు కానిస్టేబుళ్లకు గాయాలవడం పట్ల మంత్రి విచారం వ్యక్తం చేశారు. మంగళగిరి ఎన్‌ఆర్‌ఐ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని డాక్టర్లకు సూచించారు. ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం అండగా ఉంటుందని బాధితులకు మంత్రి హామీ ఇచ్చారు. దీపావళి సమయంలో అక్రమ వ్యాపారం చేసిన వారి వద్ద స్వాధీనం చేసుకున్న టపాసులను తరలిస్తున్న సమయంలో ప్రమాదం జరిగిందని మంత్రి తెలిపారు. ముగ్గురు కూడా వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని చెప్పారు. బాధితులకు మెరుగైన వైద్యం అందుతోందని అన్నారు. ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మంగళవారం ఉదయం చల్లపల్లి పోలీస్ వాహనంలో పేలుడు సంభవించింది. దీపావళి సందర్భంగా సీజ్ చేసిన టపాసులను పోలీసు వాహనంలో తరలిస్తుండగా ప్రమాదం జరిగింది. వాహనంలోని టపాసులు ఒక్కసారిగా పేలడంతో మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో ఎస్సై సహా నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి.



## జగన్ క్రిమినల్ క్రెడిట్‌ను ఎవరూ కొట్టేయలేరు

### అభివృద్దిని ఓర్వలేకనే ప్రభుత్వంపై జగన్ విమర్శలు
### మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర



అమరావతి,మార్చి31 (శ్రీచక్ర) : జగన్ క్రిమినల్, దోపిడీ విధ్వంసాల క్రెడిట్‌ను ఎవరూ చోరీ చేయలేరని మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. తన ఐదేళ్ల పాలనలో చేసింది చెప్పుకునేందుకు ఏమీ లేక చంద్రబాబు చేపడుతున్న అభివృద్ధిని క్రెడిట్ చోరీ చేసేందుకు జగన్ యత్నిస్తున్నారని విమర్శించారు. జగన్ అబద్దాలకు విస్తృత ప్రచారం కల్పించేందుకు ఆయన సైకో బ్యాచ్ పరితపిస్తోందని మంత్రి అన్నారు. ఈ మేరకు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చరిత్రలో చంద్రబాబు చరిత్రకారుడిగా గుర్తుండిపోతే.. జగన్ చరిత్రహీనుడిగా మిగిలిపోతారని మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. జగన్ అవినీతి క్రెడిట్‌ను ఎవరూ చోరీ చేయలేరంటూ మంత్రి ఎద్దేవా చేశారు. కడప స్టీల్ ప్లాంట్ పూర్తి చేయలేని క్రెడిట్ జగన్‌దేనని అన్నారు. రాష్ట్రానికి విధ్వంసకారుడు, దోపీడీదారుడనే క్రెడిట్ జగన్‌కు మాత్రమే సొంతమన్నారు. సొంత బాబాయ్‌ను హత్యచేసి పిన్నమ్మ తాళిబొట్టు తెంచిన కేసులో జగన్ ఆడిన డ్రామాల క్రెడిట్ కూడా ఎవరూ చోరీ చేయలేరని చెప్పారు. కన్నతల్లి, సొంత చెల్లిని రోడ్డున పడేసిన క్రెడిట్ ఎవ్వరూ కోరుకోరు కూడా అని వ్యాఖ్యలు చేశారు. ల్యాండ్, సాండ్, మైన్, వైన్, గంజాయ్ వంటి క్రెడిట్‌లతో యువత సహా ఎందరో జీవితాలను జగన్ నాశనం చేశారని మండిపడ్డారు. దుర్మార్గమైన ఆలోచనలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి.. 151స్థానాలు వచ్చిన పార్టీని 11కు దిగజార్చిన క్రెడిట్ ఒక్క జగన్‌ది మాత్రమేనంటూ మంత్రి విమర్శించారు. అమరావతి తీర్మానంపై సమాధానం చెప్పలేక, కుటిల రాజకీయాలకు పాల్పడుతున్న వైసీపీ నేతలకు ఇక పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. వైసీపీ భవిష్యత్తు ఇక అంధకారమే అని అన్నారు. కుల, మత, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ వైసీపీ పన్నే ఇక పారవన్నారు.

## అసోంలో మహిళలకు మూడువేల తాయిలం

### 31 హామీలతో బిజెపి మేనిఫెస్టో విడుదల

గౌహతి,మార్చి31(శ్రీచక్ర) : త్వరలో ఎన్నికలు జరగనున్న అస్సాంలో మంగళవారం బిజెపి సంకల్ప పాత్ర పేరుతో 31 హామీలతో మేనిఫెస్టోను విడుదల చేసింది. ఈ హామీల్లో కీలకంగా ఉమ్మడి పౌరస్మృతి (యుసిసి), మహిళలకు అరుణోదయ పథకం కింద నెలకు మూడువేల రూపాయల్ని నేరుగా తమ బ్యాంకు అకౌంట్లలో జమ చేయడం వంటివి ఉన్నాయి. మేనిఫెస్టో విడుదల సందర్భంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ మాట్లాడుతూ.. 'అస్సాంని ప్రకాశవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడమే బిజెపి లక్ష్యంగా పెట్టుకుంది' అని ఆయన అన్నారు. ఉత్తరాఖండ్, గుజరాత్ రాష్ట్రాల మాదిరిగానే అస్సాంలో కూడా యుసిసిని అమలు చేయడమే బిజెపి అజెండా అన్నారు. అలాగే లవ్ జీహాద్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటాం అని ఆయన అన్నారు.




యుసిసిని రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల పరిధిలోకి వచ్చే ప్రాంతాల నుంచి మినహాయిస్తామని, గిరిజన వర్గాల్లో దీని అమలు చేయమని ఆయన అన్నారు. రద రహిత అస్సాంను మార్చేందుకు రాబోయే రెండేళ్లలో 18 వేల కోట్లను ఖర్చు చేస్తాం. లక్షపతి దీదీ పథకం కింద 40 లక్షల మంది మహిళలకు 25 వేల రూపాయలు అందిస్తాం. వచ్చే ఐదేళ్లలో రెండు లక్షల జాబ్‌లు ఇస్తాం. ఒక జిల్లా, ఒక కళాశాల, ఒక విశ్వవిద్యాలయం, ఒక ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేస్తాం. అరుణోదరు పథకం కింద ఇస్తున్న రూ. 1250లను పెంచి మహిళలకు 3,000లు అందించడానికి ప్రయత్నిస్తాం అని హిమంతబిశ్వ శర్మ అన్నారు. మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో సిఎం హిమంత బిశ్వ శర్మ, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, సర్బానంద సోనోవాల్, ఆ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు దిలీప్ సైకియా హాజరయ్యారు.

## కర్నూలు జిల్లా ఇంచార్జ్ మంత్రిని కలిసిన కర్నూలు ఎస్పీ



కర్నూలు, మార్చి 31 (శ్రీచక్ర): కర్నూలు జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడుని కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ కర్నూలు ప్రభుత్వ అతిథిగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంగళవారం ఇంచార్జ్ మంత్రికి ఎస్పీ పూల మొక్కను అందజేశారు

## ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ హాస్టల్ ను తనిఖీ చెసిన న్యాయమూర్తి





కర్నూలు లీగల్, మార్చి 31 (శ్రీ చక్ర ):కర్నూలు కలెక్టర్ లోని బీసీ, ఎస్టీ, ఎస్సీ హాస్టల్ ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీల వెంకట శేషాద్రి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. న్యాయ మూర్తి విద్యార్థులకు అందుతున్న భోజనం వసతి సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన భోజనాన్ని ప్రతిరోజు అందించాలని వార్డెన్ను ఆదేశించారు. అనంతరం హాస్టల్ రికార్డులను పరిశీలించారు. పిల్లలకు చట్టపరమైన సమస్యలుంటే లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100కు కాల్ చేస్తే వెంటనే న్యాయ సహాయాన్ని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్స్ వార్డెన్స్ రజని, శైలజ, సులోచన, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేబీఆర్ బార్ వద్ద జరిగిన గొడవలో 5 మంది నిందితుల అరెస్ట్



కర్నూలు , మార్చి 31 (శ్రీచక్ర): గత నెల 25 తేదీన రాగమయూరి కమర్షియల్ స్ట్రీట్ లో గల కేబీఆర్ బార్ నందు పుల్లయ్య ఇంజనీరింగ్ కాలేజ్ 3 ఆర్డీ ఇయర్ స్టూడెంట్ జాన్ వేస్లీ చనిపోవడం జరిగింది. ఇందులో సుమారు 15 మంది మిత్రులు కేబీఆర్ బార్ నందు మార్చి 25 రాత్రి 9 గంటల సమయంలో రాఘవేంద్ర అతని మిత్రులకు మధ్య ఉన్న మనస్పర్థలు కారణంగా మద్యం సేవించి బార్ నుండి బయటికి వచ్చిన తర్వాత జరిగిన గొడవలో రాఘవేంద్ర అతని మిత్రులు కలిసి జాన్ వేస్లీ, అతని స్నేహితులైన ప్రవీణ్, నితీజ్ లను చేతులతోను పైప్ లతో కట్టగా ప్రాణభయంతో వేస్లీ హైవే వైపు పారిపోగా, నిందితులు అతన్ని వెంబదించడం తో హైవే దాటుతు ఒక బోలెరో వాహనం ఢీ కొట్టగా, వేస్లీ కి తీవ్రగాయాలు కలిగి కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోవడం జరిగింది. దీనిపై నమోదైన కల్పబుల్ హోమిసైడ్ , ఎస్సీ ఎస్టీ చట్టం కింద కేసు నమోదు పరచి, ధర్యాప్తు అధికారైనా డీఎస్పీ ఉపేంద్ర బాబు, 4వ టౌన్ సీఐ విక్రమ్ సింహ, ఎస్ ఐ చంద్ర శేఖర్ మరియు సిబ్బంది సహాయంతో నిందితులను సీసీటీవీ ఫుటేజ్ ల సహాయంతో గుర్తించి మంగళవారం మునగాలపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద రాఘవేంద్ర, శశిధర్, సందీప్, జితేంద్ర, వర్ధన్ లను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడమైనది. ఇందులో ఫుటేజ్ ల ఆధారంగా మరి కొంత మంది నిందితులను అరెస్ట్ చెయ్యాల్సి ఉంది.

# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం పాలన

**క్లిష్ట పరిస్థితుల్లోనూ అభివృద్ధి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి ప్రజలకు తెలియాలి**
**కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంత అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తాం:జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు**










కర్నూలు, మార్చి 31 (శ్రీచక్ర): అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు గా కూటమి ప్రభుత్వం పాలన అందిస్తోందని జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు 2026-27 బడ్జెట్ ఔట్రీచ్ కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ భరత్ గుప్తా, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, ఆదోని ఎమ్మెల్యే డా.పార్థసారథి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ.శ్యామ్ కుమార్,ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, మంత్రాలయం టీడీపీ ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి, ఆలూరు టీడీపీ పార్టీ ఇంచార్జి వైకుంఠం జ్యోతి, వివిధ కార్పొరేషన్ ల ఛైర్మన్ లు, డైరెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ మార్చి 31 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం బడ్జెట్ ఔట్రీచ్ కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఆర్థికపరమైన ఇబ్బందులు ఎన్ని ఉన్నా, ఏ విధంగా ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తుందో ప్రజలకు తెలియాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు.2024 వరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వెంటిలేటర్ మీద ఉందని,వెంటి లెటర్ మీద ఉన్న ఆర్థిక వ్యవస్థను ప్రధాని మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సహకారం తో చంద్రబాబు చక్కదిద్దుతున్నారని మంత్రి తెలిపారు. అధికారం మారితే అభివృద్ధి కోసం మారాలి కానీ విధ్వంసం వైపు మారకూడదని మంత్రి తెలిపారు. విభజన సమయంలో 58 శాతం జనాభా ఉన్న ఆంధ్రప్రదేశ్ కు, కేవలం 46 శాతం మాత్రమే వనరులు దక్కాయని, నిత్యం ప్రకృతి విపత్తులు, తుఫానుల తో అల్లాడే రాష్ట్రాన్ని చంద్రబాబు మెరుగైన పాలనతో గాడి లో పెట్టారని తెలిపారు.రాష్ట్ర విభజన కంటే 2019-24 లో ఎక్కువ నష్టం జరిగిందన్నారు..గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ లు కడుతూ, క్లిష్టమైన ఆర్థిక పరిస్థితుల్లో కూడా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా మన రాష్ట్రంలో పెన్షన్లను అందించడం జరుగుతోందన్నారు. పెన్షన్ల కోసం 2026-27 లో రూ. 33,485 కోట్లు, దీపం 2 పథకం కోసం రూ.2601 కోట్ల, స్త్రీ శక్తి కోసం రూ.1420 కోట్లు, తల్లికి వందనం కోసం రూ.9668 కోట్లు, అన్నదాత సుఖీభవ పథకం కోసం రూ. 6600 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఆర్థిక సంక్షోభం ని అవకాశంగా తీసుకొని ముఖ్యమంత్రి పరిపాలన చేస్తున్నారన్నారు.మెగా డీఎస్సీ ద్వారా 16300 టీచర్లను భర్తీ చేయడం జరిగిందన్నారు.. గత ఐదేళ్ల పాలనలో ఒకటి టీచర్ పోస్టులు భర్తీ చేయలేదన్నారు 2005 అన్న క్యాంటీన్ల ద్వారా రోజుకు 4,5 లక్షల మందికి ఐదు రూపాయలకే భోజనం అందిస్తున్నామన్నారు. తల్లికి వందనం కింద ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే, అందరికీ ఇస్తున్నామన్నారు. స్త్రీ శక్తి కింద మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తున్నామన్నారు.. దీపం పథకం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్ లను అందించడం జరుగుతోందన్నారు.. అన్నదాత సుఖీభవ కింద ఏడాదికి 20,000 చొప్పున అందిస్తున్నామన్నారు. ఆటో డ్రైవర్లకు సేవలో భాగంగా 15000 అందిస్తున్నామన్నారు. అలాగే మత్స్యకారులకు కూడా సాయం చేయడం జరుగుతోందన్నారు. ఉగాదికి జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేశామన్నారు. ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు అందిస్తున్నామన్నారు. గత 5 ఏళ్ల పాలన లో విద్యార్థులను మన రాజధాని ఏది అంటే చెప్పలేని పరిస్థితి ఉండేది కాదన్నారు.నేడు అంతర్జాతీయ ప్రమాణాలతో అమరావతి ని శాశ్వత రాజధానిగా నిర్మిస్తున్నామన్నారు. అమరావతి ద్వారా వచ్చే ఆదాయాన్ని 175 నియోజకవర్గాలకు అందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పోలవరాన్ని ప్రశ్నార్థకం చేసిన పరిస్థితి నుంచి 2027 కల్లా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖల ద్వారా గుంతలు లేని రోడ్లను తీర్చిదిద్దుతున్నామన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనలో భాగంగా పరిశ్రమలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.. రాష్ట్రం వదిలి పారిపోయిన పారిశ్రామిక వేత్త లను, పరిశ్రమలను తిరిగి తీసుకొస్తున్నామన్నారు. రైతులు నష్టపోకుండా పంటలను కొనుగోలు చేసి ఆదుకుంటున్నామన్నారు. కర్నూలు జిల్లా లో 52 శాఖలకు రూ. 2833, 48. 61 లక్షలతో ఈ ఏడాది బడ్జెట్ ను కేటాయించడం జరిగిందన్నారు. రూరల్ డెవలప్మెంట్, వైద్య విద్య, పాఠశాల విద్య, పంచాయతీరాజ్, పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్లకు ఎక్కువ మొత్తంలో బడ్జెట్ కేటాయింపు జరిగిందన్నారు.. ఇది కాక జిల్లాలో సూపర్ సిక్స్ పథకాల అమలుకు 2394,24.63 కోట్లను కేటాయించడం జరిగిందన్నారు. జిల్లా ఇండస్ట్రియల్ హబ్ గా అభివృద్ధి చెందుతోందన్నారు. రిలయన్స్, సిగాచి, విరూపాక్షి బల్క్ డ్రగ్, అగస్త్య సోలార్ తదితర పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా వేలాదిమందికి ఉపాధి లభిస్తుందన్నారు. కర్నూలు పశ్చిమ ప్రాంతం అభివృద్ధి పై మాస్టర్ ప్లాన్ తయారు చేయమని చంద్రబాబు ఆదేశించారు. త్వరలోనే కర్నూలు పశ్చిమ ప్రాంతానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. తుంగభద్ర డ్యామ్ కు 33 గేట్లకు గానూ, 19 గేట్లు కొత్తవి ఏర్పాటు చేశాం. మిగిలిన గేట్లను మే చివరి నాటికి పూర్తి చేస్తామన్నారు.శ్రీశైలం ప్లంజ్ పూల్ ప్రమాదం లో ఉందని నిపుణులు చెప్పినా గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ప్రస్తుతకూటమి ప్రభుత్వం నిధులు కేటాయించి, ప్లంజ్ పూల్ మరమ్మతులు చేపట్టామన్నారు. గోరుకల్లు రిజర్వాయర్ మరమ్మతులను కూడా గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ప్రస్తుత ప్రభుత్వం మొన్ననే రూ. 59 కోట్లు మంజూరు చేసి టెండర్లు పిలిచామన్నారు.. హెచ్ ఎన్ ఎస్ ఎస్ కోసం ఒక సంవత్సరంలో రూ.3860 కోట్లు ఖర్చు పెట్టామని, గత ప్రభుత్వం ఒక రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని, తట్టెడు మట్టి కూడా తీయలేదని, మోటార్లకు కరెంట్ బిల్లులు కూడా చెల్లించలేదని మంత్రి తెలిపారు. ప్రస్తుతం కరెంటు కోతలు లేవని, ప్రతి రంగంలో ముఖ్యమంత్రి ఎన్నో సంస్కరణలు తెచ్చారని మంత్రి తెలిపారు.. బడ్జెట్ ఔట్రీచ్ గురించి ప్రజలకు తెలియాలని, ప్రతి గ్రామం, మండలం, మున్సిపాలిటీ జిల్లాలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియచేయాలని మంత్రి సూచించారు.

# జిల్లాలో పరిశ్రమలకు ఊతం

**రూ.97 లక్షల రాయితీలకు ఆమోదం**
**12 పరిశ్రమల యూనిట్లకు ఆర్థిక ప్రోత్సాహం**
**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**






నంద్యాల, మార్చి 31 (శ్రీచక్ర): ఉత్పాదన, సేవా రంగాల్లో 12 యూనిట్లకు ఆర్థిక ప్రోత్సాహం అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు.× ×మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డైపీసీ) సమావేశం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ ఎస్. మహబూబ్ బాషా, డి ఆర్ డి ఏ పి డి శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, ఎల్డీఎం రవీంద్ర కుమార్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగరాజు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించి ఇప్పటివరకు మొత్తం 868 దరఖాస్తులు అందగా, సింగిల్ డెస్క్ విధానం ద్వారా 846 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. పెండింగ్లో ఉన్న 22 దరఖాస్తులను సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహంలో భాగంగా ప్రభుత్వ పథకాల ద్వారా పెట్టుబడి రాయితీలు, పావలా వడ్డీ, విద్యుత్ చార్జీలపై సబ్సిడీలు, సేల్స్ ట్యాక్స్ రాయితీలు వంటి ప్రయోజనాల కింద ఉత్పాదన మరియు సేవా రంగాలకు చెందిన 12 పరిశ్రమల యూనిట్లకు మొత్తం రూ.97.08 లక్షల రాయితీలను కమిటీ ఆమోదించినట్లు తెలిపారు. జిల్లాలో నూతనంగా ఆమోదం పొందిన 19 ప్రాజెక్టుల పురోగతిపై సమగ్ర అవగాహన కలిగి, భూసంబంధిత సమస్యలు, నీటి వనరులకు సంబంధించిన అడ్డంకులు వంటి అంశాలను విశ్లేషించి, తగిన పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఔఇఆఅంఖ తో సమన్వయం చేసుకుంటూ ప్రతి ప్రాజెక్టులో ఎదురవుతున్న సమస్యలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎల్పీజీ గ్యాస్ సరఫరాకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే జాయింట్ కలెక్టర్కు సమాచారం చేరే విధంగా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల మేనేజర్కు సూచించారు. జిల్లాలోని 44 విభాగాల్లో 12 విభాగాల పనితీరు నిరుత్సాహకరంగా ఉన్న నేపథ్యంలో, వాటి పనితీరును మెరుగుపర్చేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన కింద ఈ ఆర్థిక సంవత్సరానికి 260 మందికి శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు కేవలం 90 మందికి మాత్రమే శిక్షణ పూర్తయినట్లు వెల్లడైందని, లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పీఎం విశ్వకర్మ పథకం అమలుపై కూడా సమీక్ష నిర్వహించారు. శిక్షణ కేంద్రాల పనితీరు, లబ్ధిదారులకు అందాల్సిన టూల్ కిట్లు, రుణాల మంజూరు తదితర అంశాలపై వివరాలు ఇవ్వాలన్నారు. ఇప్పటివరకు 3,662 మందికి శిక్షణ పూర్తవగా, సుమారు 7,000 మందికి పైగా అభ్యర్థులు ఆమోదం పొందినట్లు వెల్లడించారు. ప్రస్తుతం కోబ్లర్ (చెప్పులు కుట్టే వారు), గోల్డ్స్మిత్ (బంగారు పనివారు) విభాగాలకు మాత్రమే రిజిస్ట్రేషన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గతంలో పనిచేసిన 9 ప్రైవేట్ శిక్షణ కేంద్రాలకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి సమగ్ర నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా బ్యాంకుల ద్వారా మంజూరైన రుణాలు, పెండింగ్లో ఉన్న దరఖాస్తులపై సమగ్ర నివేదికను 3 రోజుల్లో సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొత్తం ఎంఎస్ఎంఈల సంఖ్య, మండల వారీగా ఎంఎస్ఎంఈలు, ఉద్యమ్ రిజిస్ట్రేషన్ల వివరాలు, ఆన్లైన్ రిపోర్టులు మరియు పెండింగ్ స్థితిగతులపై పూర్తి సమాచారం వెంటనే సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

# కాటసాని రామభూపాల్ రెడ్డి కృషితో భూ నిర్వాసిత రైతులకు న్యాయం



కల్లూరు, మార్చి 31 (శ్రీచక్ర): ఓర్వకల్లు మండలం పరిధిలోని పాలకొలను, హుసేనాపురం గ్రామాలకు చెందిన డీఆర్డీఓ భూనిర్వాసిత రైతులు తమకు న్యాయం జరిగిందన్న ఆనందాన్ని వ్యక్తం చేశారు. కాటసాని రాంభూపాల్ రెడ్డి కృషి వలన భూ పరిహారం అందడంతో రైతులు ఆయన మంగళవారం నివాసంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మొత్తం 21 మంది రైతులు కాటసాని రాంభూపాల్ రెడ్డిని కలిసి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు ఎకరాకు రూ. 4.30 లక్షల చొప్పున మొత్తంగా రూ. 1 కోటి 30 లక్షలకు పైగా పరిహారం చెల్లించబడినట్లు వెల్లడించారు. కోర్టు ఉత్తర్వుల మేరకు తమకు న్యాయం జరిగిందని పేర్కొంటూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు రైతులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో కాటసాని రామభూపాల్ రెడ్డి పాత్ర ప్రశంసనీయమనిస్థానికులుఅభిప్రాయపడ్డారు.



## చట్టాలపై అవగాహన పెంచుకోవాలి.., సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో మాట్లాడుతున్న తాహసిల్దార్ కే.జే జే రావు..,



కోట : మార్చి 31 (శ్రీ చక్ర):ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకో వాలని కోట తాహసిల్దారు కటారి.జయ జయ రావు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం కోట మండలంలోని వెంకన్నపాలెం పంచాయితీ ఎస్టీ కాలనీలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని తాహసిల్దార్ కే.జే జే రావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా అపరిచితుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ ను పట్టించుకోవద్దని తెలిపారు. అలాగే గ్రామాల్లో కలిసికట్టుగా నివసించే విధంగా ప్రతి ఒక్కరితో స్నేహభావంతో మెలగాలన్నారు. అంతేకాకుండా గొడవలకు అల్లర్లకు దూరంగా ఉండాలని గ్రామస్తులకు సూచించారు. అదేవిధంగా పలు అంశాలపై గ్రామస్తులతో చర్చించారు. అనంతరం ఎంపీడీవో దిలీప్ కుమార్ నాయక్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉండే యువత క్రమశిక్షణతో మెలగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకన్నపాలెం సర్పంచ్ కోకర్ల మధు యాదవ్,బిజెపి నాయకులు పనబాక.కోటేశ్వరరావు గ్రామస్తులు ఉన్నారు.

## సీఐ ఎస్.ఐ ఫైర్ ఆఫీసర్ ను ఘనం గ సన్మానం చేసిన గ్రామ ప్రజలు



మార్కాపురం మార్చి 31 ( శ్రీ చక్ర)మార్కాపురం ఇటీవల కాలంలో రాయవరం. బస్సు. ప్రమాద. దుర్ఘటన. లో ఎంతో సమయస్ఫూర్తితో బాధితులను. కాపాడిన.. మార్కాపురం.. సర్కిల్ . ఇన్స్పెక్టర్.. పి. సుబ్బారావు మరియు గ్రామీణ ఎస్సై వేమన .ఏ..స్ఐ లక్ష్మీ రంగయ్యమరియు ఫైర్ హౌస్ ఆఫీసర్ రామకృష్ణ మరియు.. ఫైర్ సిబ్బంది చిరంజీవికి నీ రాయవరం .చెరువు కట్ట దగ్గర వెలసిన భక్తాంజనేయ స్వామి. దేవస్థానం నందు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి. వారికి. స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసిన ప్రధాన అర్చకులుఅనంతరం వారికి ముగ్గురు అధికారులకు పూలమాలవేసి దుశ్శాలువాతో. ఘనంగా .సన్మానించిన శు భాభినందనలు తెలిపిన. రాయవరం గ్రామ ప్రజలుఅనంతరం బసు దుర్ఘటనలో ఎంతో శ్రమించి క్షతగాత్రులనుకాపాడిన. మాజీ. సైనికుడు సానంగుల. వెంకటేశ్వర్లు. కు. దుశ్శాలువాతో. ఘనసన్మానం. చేశారు ఈ. కార్యక్రమంలో .పాల్గొన్నవారు. గోలమారి రామచంద్రారెడ్డి కంది రామకృష్ణారెడ్డి కంచర్ల రవికుమార్ గౌడ్ తమ్మిశెట్టి పండరి తర్వాత నేను ఫస్ట్ క్లాస్ అయింది డివిజనల్ అసిస్టెంట్ సర్వే దేవుండ్ల బాలయ్య ఉ ప్పు. గాలయ్య. తమ్మిశెట్టి. ఆంజనేయులు దేవుండ్ల . మల్లయ్య పొందుగుల. నాగిరెడ్డి కందుకూరు బోరయ్య కందుకూరి సోమయ్య సింగారెడ్డి. వెంకటరెడ్డినాలి. పెద్దన్న .తమ్మిశెట్టివెంకటేశ్వర్లు షేక్ ఇమాంస సయ్యద్మొలాలి. దేవుండ్ల కొండయ్య తమ్మిశెట్టి చంద్ర గోపి కుంచాల వెంకటయ్య తమ్మిశెట్టి చిన్న ఓర్చు నాగరాజు. గాయం సుబ్బరామిరెడ్డి గాయం వెంకటకృష్ణ రెడ్డి బత్తుల వెంకటేశ్వర్లు ఉప్పుతోళ్ల బాలు మాజీ సర్పంచ్ అడివి అయ్యా ఇమ్మడి కాశీ విశ్వనాథ్ ముల్లపాటి మురళి అద్దంకి శ్రీరామ్ కుంచాల వెంకటేశ్వర్లు సానంగుల వెంకట రవికుమార్ మల్లెల నాగరాజుపలువురు. గ్రామ. ప్రజలు. పాల్గొన్నారు

## నూతన జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలసిన బిజెపి నాయకులు



మార్కాపురం మార్చి 31 (శ్రీ చక్ర)మార్కాపురం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు బొంతల కృష్ణ ఆధ్వర్యంలో. నూతన జిల్లా కలెక్టర్ విజయ సునీత వారినిమర్యాద పూర్వకంగా కలిసి మార్కాపురం చిహ్నం పలకను ఆమెకు ఇవ్వడం జరిగింది అనంతరం మార్కాపురం పలకల పరిశ్రమ ప్రత్యేకంగా చూడాలని మూతపడ్డ పలకల పరిశ్రమ తిరిగిపురాణ జీవం పోయాలని ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలనిఆమెను కోరారు అనంతరం ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సరోజిని గ జీవి రెడ్డి అల్లి ఆకుల సుబ్బారావు కడియం రామయ్య పొట్టి సుబ్బారావు గోళ్ళ సతీష్ కుమార్ నాగరాజ్ కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీలు ఆందోళన

**రామచంద్రపురం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద బైఠాయింపు**

**కూటమి ప్రభుత్వం సమస్యలు గాలికొదిలేసింది**





రామచంద్రపురం, మార్చి 31( శ్రీచక్ర)రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు చేపట్టిన ఆందోళనలో భాగంగా మంగళవారం రామచంద్రపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద అంగన్వాడీలు భారీఎత్తున ధర్నా చేశారు. దానిలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద ధర్నా ని ఉదేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం, అంగన్వాడి జిల్లా కార్యదర్శి మేడిశెట్టి దుర్గమ్మ, ప్రాజెక్టు అధ్యక్షురాలు వీరలక్ష్మి మాట్లాడుతూ మన రాష్ట్రంలో పేద గర్భిణీలు బాలింతలకు,చిన్నపిల్లలకు అంగనవాడి వర్కర్లు,హెల్పర్లు, మినీ వర్కర్లు అనేక సేవలు అందిస్తున్నారని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదన్నారు. ఒక ప్రక్కన ఎమ్మెల్యేలకు జీతాలు,అలవెన్స్ పెంచుకుంటూ పోతున్న ఈ ప్రభుత్వం చిరు ఉద్యోగులైన అంగన్వాడీలకు పెంచకపోవడం దారుణం అన్నారు. అంగన్వాడీలకు వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం చేయాలని 2023 డిసెంబర్లో 42 రోజులపాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించారు. ఆ సమ్మె ముగింపు సందర్భంగా 2024 జులైలో అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని ఇతర సమస్యలు పరిష్కరిస్తామని ప్రభుత్వం మినిట్ కాపీ ఇచ్చారు. కానీ ఈ కోటమి ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా జీతాలు పెంచకపోవడం చాలా అన్యాయమని ఇప్పటికైనా అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని అన్నారు. 2024 మార్చిలో అంగన్వాడీలకు గ్రాడ్యుటీ అమలు చేస్తామని జీవో నెంబర్ 8 ఇచ్చారు.కానీ నేటికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి చట్టం అమలు చేయడానికి గైడ్లైన్స్ రూపొందించలేదని పేర్కొన్నారు. 2025 డిసెంబర్ తర్వాత కొంతమంది రిటైర్ అయినారు. కొంతమంది సర్వీసులో ఉండి చనిపోయారు. వారికి ఎటువంటి బెనిఫిట్స్ రాలేదన్నారు .రూరల్ లో ఉన్న అంగనవాడి వర్కర్లకు సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని హెల్త్ ప్రమోషన్ లో రాజకీయ జోక్యం వలన అర్హులకు ప్రమోషన్లు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రీస్కూల్ పిల్లలకు సాయంత్రం ఇస్తున్న స్నాక్స్ ఆపివేశారనిఅన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని,పెండింగ్లో ఉన్న 1810 మిని వర్కర్లకు క్వాలిఫికేషన్ రిలాక్సేషన్ ఇచ్చి మెయిన్ సెంట్రల్ గా మార్చాలి. గ్రాడ్యుటీ అమలుకు గైడ్లైన్స్ రూపొందించాలి. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలన్నారు .అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అర్బన్, రూరల్ వ్యత్యాసం లేకుండా అందరికీ అమలు చేయాలి. హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లైన్స్ రూపొందించి అమలు చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలన్నారు. మే నెల అంతా వేసవి సెలవులు జీవో వెంటనే ఇవ్వాలన్నారు. లబ్ధిదారులకు బియ్యం, ఆయిల్, కందిపప్పు, క్వాంటిటీ పెంచాలి. మెనూ ఛార్జీలు పెంచాలి. ఉచితంగా గ్యాస్ సర్ఫరా చేయాలన్నారు. ప్రీ స్కూలు బలోపేతం చేయాలి , ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకం అమలు చేయాలని ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరూ అంగన్వాడీ సెంటర్లో ఉండాలని జీవో ఇవ్వాలి అన్నారు. ప్రీ స్కూల్ పిల్లలకు సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలన్నారు.సిడిపివోకి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించారు

## క్యూఆర్ కోడ్ తో గ్రామగ్రామాన బిజెపి పార్టీ స్తూపాలు ...!

**పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి బిజేపి శ్రేణులు కసరత్తు**
**క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజల్లోకి కేంద్ర ప్రభుత్వ పథకాలు**
**పార్టీ మరింత బలోపేతం మండల అధ్యక్షులు శివాజీ**






కాజులూరు, మార్చి 31( శ్రీచక్ర)ఏప్రిల్ 6వ తేదీన ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి క్యూఆర్ కోడ్ తో పార్టీ స్తూపాలు గ్రామ గ్రామాన ఏర్పాటు చేయనున్నట్లు కాజులూరు మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం కాజులూరు మండల శాఖ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకమైన పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి మండల బిజెపి శ్రేణులు కసరత్తు మొదలు పెట్టింది. కాజులూరు మండలం మంజేరు గ్రామంలో ఈకార్యక్రమంపై మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ బిజెపి శ్రేణులతో సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షులు శివాజీ అధ్యక్షతన మంజేరు గ్రామంలో ఏర్పాటైన సమావేశంలో మాట్లాడుతూ, జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ,"మన ఊరు మన జెండా" కోనసీమ జిల్లా కన్వీనర్ సలాది వీరబాబు ల పిలుపు మేరకు, మండలంలో 26 పంచాయతీల్లో ప్రతి పంచాయతీకి ఒక జెండాతో స్తూప వేసి క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు , గ్రామాల్లో వచ్చే నిధులు, తెలియజేసే ఒక నూతన పద్ధతి రాష్ట్ర పార్టీ ప్రవేశపెట్టిందని శివాజీ పేర్కొన్నారు .దీని ద్వారా ప్రజల్లోకి బిజెపి మరింత బలోపేతం అవుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నిమ్మన రాజేష్ వాసంశెట్టి రామకృష్ణ మండల యువమోర్చా నాయకులు పుణ్యమంతుల నరేంద్ర లోవరాజు తదితరులు పాల్గొన్నారు

## నూతన జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలసినఆర్.హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ ఏ.పి. రాష్ట్ర చీఫ్ కన్వీనర్



మార్కాపురం మార్చి 31 ( శ్రీ చక్ర) మార్కాపురం జిల్లా నూతన కలెక్టర్ విజయ సునీత వారిని మర్యాద పూర్వకముగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన యం.ఆర్.హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ ఏ.పి. రాష్ట్ర చీఫ్ కన్వీనర్ పోలేపల్లి వెంకట లక్ష్మీ నారాయణ మార్కాపురం జిల్లా చైర్మన్ డాక్టర్ యన్.వి.బి.యల్. కిరణ్ కుమార్ , మార్కాపురం మండల ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు టి.అల్లూరి యాదవ్ , యర్రగొండపాలెం వైస్ ప్రెసిడెంట్ కోలా శ్రీనివాస్ గ, మార్కాపురం జిల్లా జాయింట్ సెక్రటరి మండ్ల శివప్రసాద్ పాల్గొని ఈ ప్రాంత సమస్యలపై చెప్పడం జరిగిందిఅనంతరం జిల్లా కలెక్టర్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు

# అమరావతి పేరిట ప్రజలను మోసం చేస్తున్న సిఎం చంద్రబాబు

**అమరావతి రాజధానికి వైసీపీ వ్యతిరేకం కాదు**
**రాజధాని పేరిట చేస్తున్న అవినీతికే వ్యతిరేకం**
**మీరే అధికారంలో ఉన్నారు కదా తీర్మానం ఎందుకు?**
**తీర్మానం పేరుతో తెరమీదకు డైవర్షన్ పాలిటిక్స్**
**వైఎస్ఆర్సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు సూర్యప్రకాశ్**

రామచంద్రపురం, మార్చి 31( శ్రీచక్ర)అమరావతి రాజధాని అని చెప్పి అసెంబ్లీలో తీర్మాణం పేరిట రాష్ట్ర ప్రజలను మరోసారి మోసానికి గురిచేస్తున్నారని వైఎస్ఆర్ సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు, రామచంద్రపురం నియోజకవర్గ పార్టీ కో ఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్ విమర్శించారు. రామచంద్రపురం పట్టణంలో గల వైసీపీ పార్టీ కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అమరావతి రాజధానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు వ్యతిరేకం కాదనే విషయాన్ని కూటమి ప్రభుత్వం తెలుసు కోవాలన్నారు. గతంలో అమరావతి రాజధానికి వ్యతిరేకంగా వైఎస్ఆర్ సీపీ ఎప్పుడూ మాట్లాడలేదని, అదే విధంగా పరిపాలన వికేంద్రీకరణతో అన్ని ప్రాంతల అభివృద్ధి కోసం మాట్లాడటం జరిగిందన్నారు. ప్రస్తుతం చంద్రబాబు ముఖ్యమంత్రిగా కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నారని, వారిని ఎవరు అడ్డుకుంటారని ప్రశ్నించారు. 2028 నాటికి అమరావతిని నిర్మిస్తామని చెబుతున్న చంద్రబాబునాయుడు అప్పుడు కూడా కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంటుండగా ప్రస్తుతం ఈ తీర్మాణం అవసరం ఏమిటో చెప్పాలని సూర్యప్రకాష్ ప్రశ్నించారు. సూపర్ సిక్స్ పేరుతో హామీలను గుప్పించిన చంద్రబాబు వాటిని అమలు చేయకుండా అమరావతి రాజధాని తీర్మాణం పేరుతో డైవర్షన్ పాలిటిక్స్కు తెరతీస్తున్నారని విమర్శించారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు అధికారంలో ఉంటూ 2028లోపు రాజధాని పూర్తి చేస్తామని చెబుతూనే అదే సమయంలో ఎవరైనా మార్చేస్తారు అంటూ ప్రచారం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. అమరావతి పేరిట ప్రజలను మభ్యపెట్టడం జరగుతోందని, భూములు ఇచ్చిన రైతులు పరిస్థితి దారుణంగా ఉందన్నారు. అమరావతి రాజధాని కోసం అంత అత్యవరసంగా తీర్మాణం చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందో చెప్పాలన్నారు. ఎవరు అడ్డుపడ్డారు, ఎవరు వ్యతిరేకించారు ఈ ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని సూర్యప్రకాశ్ ప్రశ్నించారు. అమరావతి రాజదాని తీర్మాణం పేరుతో ప్రభుత్వం దోబూచులాట ఆడుతోందని ఆయన విమర్శించారు. మొదటి దశలో 50వేల ఎకరాలు తీసుకున్నారని, ఒక్కో ఎకరా అభివృద్ధికి రూ. 2 కోట్లు, అంటే మొత్తంగా లక్ష కోట్లు అవసరం రోడో దశలో మరో 20500 ఎకరాలకు గాను రూ. 50వేల కోట్లు మొత్తం ఖర్చు భారీగా పెరుగుతుందని, ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న పరిస్థితిల్లో ఎలా ఖర్చు చేస్తుందో వివరించకుండా 2028 నాటికి అమరావతిని నిర్మాణం పూర్తి చేస్తామమని చంద్రబాబునాయుడు ప్రజలను మోసం చేస్తున్నార న్నారు. అమరావతి నిర్మాణానికి దాదాపుగా రూ. 2లక్షల కోట్లు అవసరం కాగా దానిని భరించే శక్తి రాష్ట్రానికి ఉందా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూస్తే ఇది సాధ్యమా అనే ప్రశ్నలు సహజంగా వస్తు న్నాయన్నారు. వైఎస్ఆర్ సీపీ అభివృద్ధి వికేంద్రీకరణలో అమరావతిని వ్యతిరేకించలేదని, కానీ అభ్యంతరం అంతా అమరావతి నిర్మాణంలో జరుగుతుందన్న అవినీతిని మాత్రమే వ్యతిరేకిస్తుందని సూర్యప్రకాష్ స్పష్టం చేశారు. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అమరావతిలోనే ఇంటి నిర్మాణం చేసుకున్నారని, అమరావతి ప్రాంతంపై వ్యతిరేకత లేదని ఆయన స్పష్టం చేశారు. క్రాప్ ఇన్సూరెన్సు ఏమైంది బాబూ...?గతంలో వైఎస్ఆర్ సీపీ అదికారంలో ఉండగా రైతుల వద్ద నుంచి ఒక్క రూపాయి కూడా వసూలు చేయకుండా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి క్రాప్ ఇన్సూరెన్సును ప్రభుత్వమే భరించే విధంగా చేశారని, ఎప్పటికప్పుడు ఇన్సూరెన్సును రైతుల ఖాతల్లో జమ చేసేవారని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఇన్సూరెన్సు డబ్బులు రైతులతోనే కట్టించారని గతంలో జరిగిన తుఫానుల మూలంగా నష్టం వాటిల్లినా ఇప్పటివరకు రైతులకు క్రాప్ ఇన్సూరెస్సు డబ్బులు జమ చేయకుండా ఈ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందన్నారు. గతంలో తుఫానుల మూలంగా నష్టపోయిన రైతులకు వెంటనే క్రాస్ ఇన్సూరెన్సు రైతుల ఖాతాల్లోకి జమ చేయాలని సూర్యప్రకాశ్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రామచంద్రపురం టౌన్ కన్వీనర్ గాదంశెట్టి శ్రీధర్, రామచంద్రపురం మండల కన్వీనర్ పోలినాటి వరప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు కొయ్య బంగారు బాబు, జిల్లా సెక్రటరీ వెన్నెటి బాబు, రాష్ట్ర రైతు విభాగ అధ్యక్షులు గుణ్ణం సూరిబాబు, బండి బుజ్జి, రావూరి రాజా, సి హెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# స్పోర్ట్స్ న్యూస్

## చెన్నైపై పగ తీర్చుకున్న జడేజా..




ఐపీఎల్ 2026లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌పై రాజస్థాన్ రాయల్8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. రాజస్థాన్ బౌలర్ల ధాటికి సీఎస్కే 127 పరుగులకే కుప్పకూలింది. సీఎస్కే నుంచి రాజస్థాన్ జట్టులోకి వెళ్లిన స్టార్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా ఈ మ్యాచ్‌లో రెండు వికెట్లు తీసి సత్తా చాటాడు.ఈ మ్యాచ్‌లో జడేజామూడు ఓవర్లు వేశాడు. కేవలం 18 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. డేంజరస్ ప్లేయర్ శివం దూబెతో పాటు సర్ఫరాజ్ ఖాన్ వికెట్లను పడగొట్టి గన్ ఫైర్ సెలబ్రేషన్స్ చేశాడు. జడ్డూ భాయ్ చేసిన సెలబ్రేషన్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. రవీంద్ర జడేజా చేసిన గన్ ఫైర్ సెలబ్రేషన్స్‌పై నెటిజన్లు రకరకాల పోస్టులు పెడుతున్నారు. తనను ట్రేడింగ్ ద్వారా వదిలేసినందుకుగాను చెన్నై సూపర్ కింగ్స్‌పై ఈ విధంగా జడేజా పగ తీర్చుకున్నాడని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. గత సీజన్ వరకు చెన్నై హీరోగా పేరుగాంచిన అతడు ఇప్పుడు అదే జట్టుకు విలన్‌గా మారిపోయాడని మరికొందరు పోస్టులు పెడుతున్నారు.ఐపీఎల్ ప్రారంభమైన 2008లో రవీంద్ర జడేజా తొలిసారి రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఆ సీజన్ లో రాజస్థాన్ తొలి ఐపీఎల్ టైటిల్ గెలవడంలో జడేజా కీలకపాత్ర పోషించాడు. 2010లో ఐపీఎల్‌కు దూరంగా ఉన్న జడేజాను 2011 సీజన్‌కు కొచ్చి టస్కర్స్ కొనుగోలు చేసింది. ఆ తర్వాత ఆ జట్టుపై నిషేధం పడడంతో జడ్డూ భాయ్ కోసం 2012 వేలంలో సన్ రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్ పోటీ పడ్డాయి. చివరికి చెన్నై అప్పట్లోనే రూ. 9.8 కోట్లకు జడేజాను సొంతం చేసుకుంది. మధ్యలో అనేక పరిణామాలు చోటుచేసుకున్నాయి. తాజాగా ఐపీఎల్ 2026కు ముందు ట్రేడింగ్‌లో శాంసన్‌ను దక్కించుకున్న సీఎస్‌కే జడేజాను రాజస్థాన్‌కు బదిలీ చేసింది.

## అదే మా ఓటమికి కారణం.. సీఎస్కే కెప్టెన్ రుతురాజ్




ఐపీఎల్ 2026 భాగంగాజరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో చెన్నై సూపర్ కింగ్స్ ఘోర పరాజయం చవిచూసింది. చెన్నై జట్టు 127 పరుగులు చేయగా.. ఛేజింగ్‌లో రాజస్థాన్ సునాయాసంగా ఆధిపత్యం చెలాయించి, ఘన విజయాన్ని నమోదు చేసింది. ఈ ఓటమి బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సీఎస్కే ఎదుర్కొంటున్న ఇబ్బందులను బట్టబయలు చేసింది. ఇక మ్యాచ్ అనంతరం ఓటమిపై సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ పలు విషయాలను వెల్లడించాడు. రాజస్థాన్ మ్యాచ్ ఓటమి తమకు గుణపాఠం లాంటిదని, తప్పులతో సీజన్‌ను ప్రారంభించినప్పుడే రాబోయే మ్యాచ్‌ల్లో ఎలా ఆడాలన్న దానిపై స్పష్టత వస్తుందని తెలిపాడు.మ్యాచ్ అనంతరం రుతురాజ్ మీడియాతో మాట్లాడుతూ.. 'మ్యాచ్ ఓటమి మాకు పెద్దగా నిరాశ కలిగించలేదు. అయితే మా ఇన్నింగ్స్ ఆరంభంలో రాజస్థాన్ రాయల్స్ బౌలర్లు జోఫ్రా ఆర్చర్, నంద్రీ బర్గర్‌లు బౌలింగ్ చేస్తున్నప్పుడు పరిస్థితులు కఠినంగా ఉన్నాయనిపించింది. రాజస్థాన్ బౌలర్లు లైన్ అండ్ లెంగ్త్‌తో బంతులు వేశారు. ఇన్నింగ్స్ ఆరంభంలో పేసర్లు, మధ్యలో స్పిన్నర్లకు పిచ్ సహకరించినట్లు అనిపించింది. పిచ్ ఎలా ఉన్నప్పటికీ మేము బ్యాటింగ్ మరింత మెరుగ్గా చేసి ఉంటే.. 150 నుంచి 160 స్కోరు వచ్చేది' అని తెలిపాడు.'ఈ రోజుల్లో, ఏది మంచి స్కోరో ఎవరికీ తెలియదు, కాబట్టి మనం ఆడుతూనే ఉండాలి. వికెట్ కఠినంగా ఉన్నప్పుడు పరుగులు రావడం కష్టమైపోతుంది. అందుకే ఫలితంపై మాత్రం పెద్దగా నిరాశ చెందడం లేదు. మరో మూడు రోజుల్లో ఇంకో మ్యాచ్ ఉంది. దీంతో జట్టులో అందరూ సానుకూలంగా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత నాపై ఉంది. మా జట్టులో ఎక్కువ మంది యువ ప్లేయర్లు ఉన్నారు. మాకు బలమైన బ్యాటింగ్ లైనప్ ఉంది. భారీ స్కోర్లు చేయగల సత్తా మాకు ఉంది' అని చెప్పుకొచ్చాడు. ఏప్రిల్ 3న చెన్నై సూపర్ కింగ్స్ తదుపరి మ్యాచ్ కింగ్స్ ఎలెవన్ పంజాబ్‌తో తలపడనుంది.

## ఆ భయంతో త్వరగా నిద్రపోయాను: వైభవ్ సూర్యవంశీ

టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ 2026 సీజన్‌ను రికార్డుల వేటను ప్రారంభించాడు. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓ రికార్డుతో తన వేటను ఆరంభించాడు. ఈ మ్యాచ్‌లో ఈ రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ కేవలం 15 బంతుల్లోనే అర్ధ సెంచరీ చేశాడు. అతిపిన్న వయసులో వేగవంతమైన హాఫ్ సెంచరీ చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఇది ఇలా ఉంటే.. సీఎస్‌కే మ్యాచ్ అనంతరం తనకు సంబంధించిన ఓ ఆసక్తికర విషయాన్ని వైభవ్ వెల్లడించాడు. మార్చి 27న తన పుట్టిన రోజు వేడుకను కూడా చేసుకోలేదట. అందుకు గల కారణాలను కూడా అతడు వెల్లడించాడు.'చెన్నై సూపర్ కింగ్స్‌తో మ్యాచ్ ఉన్న నేపథ్యంలో పుట్టిన రోజు వేడుకలను ప్రత్యేకంగా ఏమీ చేసుకోలేదు. నా కోసం కేక్ కటింగ్ కూడా ఏర్పాటు చేశారు. కానీ, ఆ కేకును నాకు పూసేస్తారని భయపడ్డాను. దాని నుంచి తప్పించుకునేందుకు త్వరగా నిద్రపోయాను. అలా నా పుట్టినరోజు సాధారణంగానే గడిచింది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. నేను కొత్తగా ఏమీ చేయలేదు. పవర్‌ప్లేలో దూకుడుగా ఆడటమే నా లక్ష్యం. ఇన్నింగ్స్ ప్రారంభంలో కాస్త బ్యాటింగ్‌కు కష్టమనిపించింది. కానీ, బంతి పాతబడిన కొద్దీ ఈజీగా మారిపోయింది. అందరిలా నేను కూడా డిఫెన్స్ గురించి ఆలోచిస్తుంటాను' అని వైభవ్ తెలిపాడు.'ఈ మ్యాచ్‌లో మాత్రం పవర్‌ప్లేలోనే ఆధిపత్యం ప్రదర్శించాలని భావించాం. లక్ష్యం చిన్నదైనప్పటికీ ప్రత్యర్థి బౌలర్లు కాస్త కట్టుదిట్టంగా బంతులేస్తే పెద్దదిగా మారిపోయే ప్రమాదం ఉంది. అందుకే, పవర్‌ప్లేలో చాలా దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించాం. మా కోచ్‌లు నా సహజసిద్ధమైన ఆటను ఆడాలని చెబుతారు. ప్రతి బంతి తర్వాత నా సహచర ఆటగాడు యశస్వి జైస్వాల్ మాట్లాడుతూనే ఉంటాడు. అతడే సింగిల్స్ తీసి.. స్ట్రైకింగ్ ఇచ్చాడు. భారీ షాట్లు కొట్టేందుకు ప్రోత్సహించాడు' అని వైభవ్ సూర్యవంశీ వెల్లడించాడు. చెన్నైపై విజయంతో ఐపీఎల్ 2026ను ఘనంగా ప్రారంభించిన రాజస్థాన్ రాయల్స్, ఏప్రిల్ 4న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్‌తో తలపడనుంది.



## సిగ్నేచర్ సెలబ్రేషన్స్.. నిషేధం మాత్రం పడకుండా చూసుకుంటా: ఎల్ఎస్‌జీ ప్లేయర్ దిగ్వేశ్




దిగ్వేశ్ రాఠీ.. ఈ పేరు ఎక్కడో విన్నట్టు ఉంది కదా! ఐపీఎల్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తోన్న ద్విగేశ్.. ప్రతి సీజన్‌లోనూ వివాదాలకు కేరాఫ్‌గా అడ్రస్‌గా నిలుస్తుంటాడు. ముఖ్యంగా వికెట్ పడగొట్టిన ప్రతిసారీ ఏదో సిగ్నేచర్ చేస్తున్నట్లు సంబరాలు చేసుకునేవాడు. ఈ విషయంలో గతేడాది అభిషేక్ శర్మతో కాస్త ఘర్షణ వాతావరణమూ తలెత్తింది. పలుమార్లు జరిమానాను ఎదుర్కొన్న దిగ్వేశ్.. ఓ మ్యాచ్ సస్పెన్షన్‌కు కూడా గురయ్యాడు. ఇప్పుడు మళ్లీ ఐపీఎల్‌లో ఆడుతున్న నేపథ్యంలో దిగ్వేశ్.. తన సిగ్నేచర్ సంబరాలపై స్పందించాడు.'నేను ఇక్కడ ఏ ప్లేయర్‌నూ అవమానించడం లేదు. నా ఉద్దేశం కూడా అది కాదు. ఎవరూ కూడా నా సంబరాలను ఆపలేరు. ఏ బ్యాటర్ అయినా సెంచరీ చేసిన తర్వాత బ్యాట్‌పై తమ హెల్మెట్ పెట్టుకుని సెలబ్రేట్ చేసుకుంటారు కదా.. అలాగే నేను కూడా ఇలా సంబరాలు చేసుకుంటా. రిషభ్ భాయ్, మేనేజ్‌మెంట్ మాత్రం నాకు ఓ సూచన చేశారు. నేను ఎలాంటి స్పెషల్ సెలబ్రేషన్స్ చేసుకున్నా.. నిషేధం మాత్రం పడకుండా చూసుకోమని చెప్పారు. నేను అదే పాటిస్తా' అని దిగ్వేశ్ తెలిపాడు.ఒకే సీజన్‌లో మూడుసార్లు ఉల్లంఘనలకు పాల్పడినందుకు దిగ్వేశ్‌పై భారీ జరిమానా పడింది. తొలుత 25శాతం జరిమానా.. తదుపరి రెండుసార్లు 50శాతం చొప్పున ఫైన్ పడింది. ఒక మ్యాచ్ నిషేధం కూడా ఎదుర్కొన్నాడు. ఐపీఎల్ నిబంధనల ప్రకారం.. అతడి ఖాతాలో ఒక డీమెరిట్ పాయింట్ కూడా పడిన విషయం తెలిసిందే.

## ఐపీఎల్ 2026: గుజరాత్‌తో పంజాబ్ ఢీ.. పిచ్ రిపోర్ట్ ఇదే!




స్పోర్ట్ డెస్క్: ఐపీఎల్ 2026 భాగంగా ఇప్పటి వరకు జరిగినా మూడు మ్యాచుల్లోనూ ఛేజింగ్ జట్లే విజయం సాధించాయి. నిన్న జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌పై రాజస్థాన్ రాయల్స్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఇవాళ(మంగళవారం) గత సీజన్‌లో రన్నరప్‌గా నిలిచిన పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ పోరుకు సిద్ధమయ్యాయి. ముల్లన్‌పూర్‌లోని మహారాజా యాదవేంద్ర సింగ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా ఈ రెండు జట్లు తలపడనున్నాయి. ఈ పోరులో మంచి ఆరంభం లభించి.. విజయం సాధించాలని ఇరు జట్లు ఆశిస్తున్నాయి.గతేడాది శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలోని పంజాబ్ ఫైనల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చేతిలో ఓడిన సంగతి తెలిసిందే. కాబట్టి ఈ సీజన్‌లో, ఇవాళ గుజరాత్‌తో జరిగే పోరులో మెరుగైన ప్రదర్శన చేయాలని ఆశిస్తున్నారు. మరోవైపు శుభ్‌మన్ గిల్ నాయకత్వంలోని గుజరాత్ టైటాన్స్ విషయానికొస్తే.. రెండవ టైటిల్‌ను అందుకోవాలనే కసితో ఆ జట్టు మ్యాచ్‌కు రెడీ అవుతోంది. ఐపీఎల్ టోర్నీలో ఇప్పటి వరకు ఈ రెండు జట్లు ఆరుసార్లు ముఖాముఖిగా తలపడ్డాయి. మూడుసార్లు గుజరాత్, మూడుసార్లు పంజాబ్ గెలిచి సమఉజ్జీగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ మ్యాచ్‌లో ఎవరు గెలుస్తారనేది ఆసక్తికరంగా మారింది.ముల్లన్‌పూర్ పిచ్ బ్యాటర్లకు అనుకూలంగా ఉంటుంది. ఈ పిచ్‌పై అధిక స్కోరు నమోదయ్యే అవకాశం ఉంది. టాస్ గెలిచిన జట్టు బ్యాటింగ్ ఎంచుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అలానే ఈ మ్యాచ్‌పై వర్ష ప్రభావం ఉండదని స్థానిక వాతావరణ శాఖ వెల్లడించింది. వర్షం కురిసే అవకాశం చాలా తక్కువ ఉందని, వాతావరణం తేమతో కూడి ఉంటుందని అధికారులు తెలిపారు.

## విషాదం.. ఐపీఎల్ బ్రాడ్‌కాస్ట్ ఇంజినీర్ అనుమానాస్పద మృతి

ఐపీఎల్ 2026 సీజన్ ఉత్సాహంగా కొనసాగుతున్న వేళ.. ఓ విషాద ఘటన పెను సంచలనం సృష్టిస్తోంది. ఐపీఎల్ మ్యాచ్‌ల బ్రాడ్‌కాస్ట్ ఇంజినీర్‌గా పనిచేస్తోన్న జాన్ విలియమ్ అనుమానాస్పదంగా మృతి చెందారు. ముంబైలోని ఓ హోటల్ గదిలో ఆయన ప్రాణాలు విడిచారు. మృతికి గల కారణాల తెలియరాలేదు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.మార్చి 24న జాన్ విలియమ్ ముంబైలోని ఓ హోటల్‌కు వచ్చారు. మార్చి 29న ముంబై ఇండియన్స్-కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య జరిగిన మ్యాచ్ సమయంలో ఆయన వాంఖడే స్టేడియంలోనే ఉన్నారు. మ్యాచ్ అనంతరం హోటల్ రూమ్‌కు వచ్చారు. అయితే 30వ తేదీ నుంచి రిసెప్షన్ వాళ్లు ఎన్నిసార్లు ఫోన్ కాల్ చేసినా జాన్ స్పందించలేదు. దీంతో అనుమానం వచ్చి హోటల్ సిబ్బంది ఎమర్జెన్సీ కీతో గదిని తెరిచి చూశారు. కాగా జాన్ విలియన్ గదిలో పడిపోయి ఉన్నారు. వెంటనే హోటల్ డాక్టర్‌ను పిలిపించి పరీక్షించారు. అప్పటికే జాన్ మృతి చెందినట్లు వైద్యుడు నిర్ధారించాడు. ఆయన మృతికి స్పష్టమైన కారణాలు, ఆధారాలు లేకపోవడంతో పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. అయితే ఇదే తరహాలో 2020లో ప్రముఖ వ్యాఖ్యాత డీన్ జాన్స్ కూడా మృతి చెందారు.






# వారణాసి సినిమాపై ఇంట్రెస్టింగ్ అప్ డేట్!



సూపర్ స్టార్ మహేష్ కథానాయకుడిగా దర్శక ధీరుడు రాజమౌళి దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా 'వారణాసి' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం షూటింగ్ శర వేగంగా జరుగుతోంది. చిత్రీకరణ మొదలైన నాటి నుంచి రాజమౌళి అండ్ కో ఎక్కడా గ్యాప్ తీసుకోకుండా పని చేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో ముందుగా ప్రకటించిన సమయానికే రిలీజ్ చేయాలని కట్టుబడి టీమ్ పని చేస్తోంది. ఈనేపథ్యంలో సినిమాకు సంబంధించి ఇంట్రెస్టింగ్ అప్ డేట్ ఒకటి వెలుగులోకి వచ్చింది. మహేష్ తన పార్ట్ షూటింగ్ ను సెప్టెంబర్ లేదా? అక్టోబర్ కల్లా పూర్తి చేస్తారని తెలిసింది. అనంతరం కీరవాణి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ పనులు మొదలు పెట్టాలని ప్లాన్ చేసుకుంటున్నారుట. సాధారణంగా రాజమౌళి సినిమాలంటే షూటింగ్ పూర్తి చేయడానికి సమయం తీసుకుంటారు. కానీ 'వారణాసి' విషయంలో మాత్రం జక్కన్న పక్కా ప్లానింగ్తో షూటింగ్ను పరుగులు పెట్టిస్తున్నారు. ఓవైపు మహేష్ పై సన్నివేశ్యాలు చిత్రీకరిస్తుండగా మరోవైపు ఇతర పాత్రలకు సంబంధించిన షూటింగ్ కూడా ఏక కాలంలో జరుగుతోంది. కీలక షూట్ లో రాజమౌళి ఉండగా , మిగతా పార్ట్ కు సంబంధించిన షూట్ లో ఆయన టీమ్ పని చేస్తోంది. హీరోపై సన్ని వేశాల చిత్రీకరణ పూర్తయిందంటే మెజార్టీ పార్ట్ షూటింగ్ మొత్తం పూర్తయినట్లే. అప్పటి నుంచి షూటింగ్ పరంగా పెద్దగా ఫోకస్ చేయాల్సిన పని తగ్గుతుంది. సెట్ లో రాజమౌళి ఉన్నా? లేకపోయినా ఆయన టీమ్ మిగతా పనుల్ని సునాయాసంగా పూర్తి చేస్తుంది. అలాగే రాజమౌళి ప్రతి సినిమాకు విజువల్ ఎఫెక్ట్స్, ఇతర సాంకేతిక విభాగాలకు ఎక్కువ సమయాన్ని కేటాయిస్తారు. అయితే 'వారణాసి' విషయంలో షూటింగ్తో పాటు సమాంతరంగా సాంకేతిక పనులను కూడా పూర్తి చేసేలా టీమ్ ప్లాన్ చేస్తోంది. మహేష్ బాబు షూటింగ్ పూర్తి చేసిన తర్వాత సినిమాను పూర్తి స్థాయిలో ఆవిష్కరించేందుకు కావాల్సిన సమయాన్ని రాజమౌళి తెలివిగా సద్వినియోగం చేసుకుంటారు. ఇలా చేయడం వల్ల 'వారణాసి' అనుకున్న సమయానికి విడుదల కావడానికి ఎంతో దోహదపడుతుంది. ఈ చిత్రాన్ని గ్లోబల్ స్థాయిలో రిలీజ్ ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ఏకంగా 120 దేశాల్లో రిలీజ్ చేస్తున్నారు. ఒకేసారి ఇన్ని దేశాల్లో రిలీజ్ చేయడం అన్నది చిన్న టాస్క్ కాదు. రిలీజ్ కు సంబంధించి గ్లోబల్ స్థాయిలో పెద్ద పెద్ద ఏజెన్సీలు, పంపిణీ సంస్థలతో సంప్రదింపులు జరపాల్సి ఉంటుంది. అందుకు కూడా సమయం ఎక్కువగానే పడుతుంది. అయితే రాజమౌళి లాంటి లెజెండ్ కు అదేం పెద్ద పని కాదు. ఆస్కార్ తో అంతర్జాతీయంగా తనకున్న గుర్తింపుతో అనుకున్న గొప్పగా పాన్ వరల్డ్ లో రిలీజ్ చేస్తారు.

# సక్సెస్ అయితేనే కృతిశెట్టికి కలిసొచ్చేది!



కృతి శెట్టి టాలీవుడ్ ..కోలీవుడ్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. అందం, అభినయం, ట్యాలెంట్ ఉన్నా?టాలీవుడ్ లో అవకాశాలు అందుకోవడంలో విఫలమైంది. దీంతో కోలీవుడ్ లో కూడా అదృష్టాన్నిపరీక్షించుకుంది. అక్కడా అదే పరిస్థితి. కాకపోతే? తెలుగు కంటే తమిళ్ లో మెరుగ్గా కనిపిస్తోంది. సినిమా ఫ్లాప్ అయినా మరో ఛనా?స్ అందుకోగల్గుతుంది. అక్కడైనా ఇలా ఎంత కాలం? దీంతో అమ్మడి కెరీర్ హిట్ కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో కృతి శెట్టి ఆశలన్నీ తాజా చిత్రం 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' పైనే ఉన్నాయి. విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో తెరకె క్కుతోన్న ఈ సినిమాపై కోలీవుడ్తో పాటు టాలీవుడ్లోనూ మంచి అంచనాలు ఉన్నాయి. ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రం ఒక డిఫరెంట్ కాన్సెప్ట్తో తెరకెక్కుతోంది. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో మంచి బజ్ ఏర్పడింది. లేడీ సూపర్ స్టార్ నయనతార కూడా గెస్ట్ రోల్ పోషించడం సినిమాకు కీలకంగా మారింది. ప్రత్యేకించి కృతి శెట్టికి తమిళంలో పెద్ద బ్రేక్ ఇచ్చే సినిమా అవుతుందని ఎంతో ధీమాతో ఉంది. ఈ విషయంలో మేకర్స్ కూడా అంతే కాన్ఫిడెంట్ గా ఉన్నారు. 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' సూపర్ హిట్ అయితే కృతి గ్రాఫ్ మళ్లీ ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. సినిమా గనుక ఆశించిన స్థాయిలో ఆడకపోతే? కృతి శెట్టి కెరీర్ మరిన్ని ఇబ్బందుల్లో పడే ప్రమాదం ఉంది. ఇప్పటికే కొత్త కథానాయికల నుంచి పోటీ పెరగడం, పాన్-ఇండియా సినిమాల ట్రెండ్ నడుస్తుండటంతో, పాత ఫామ్ను అందుకోవడం అమ్మడికి సవాలుగా మారింది. తమిళంలో విజయం సాధిస్తేనే తెలుగు మేకర్స్ ఆమె వైపు మళ్లీ చూసే పరిస్థితి కనిపిస్తోంది. లేకపోతే చిన్న సినిమాలకే పరిమితం కావాల్సి వస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే కృతిశెట్టి మాత్రం తనలో స్కిల్స్ ను మెరుగు పరుచుకుంటుంది. కథల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటుంది. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలను ఎంచుకుంటుంది. ఈ నేపథ్యంలో'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' విజయం ఓ టర్నింగ్ పాయింట్ అవుతుందని ఆశీస్తుంది. తమిళ తంబీలు అమ్మడిని ఆదరిస్తే ఆ వేడి టాలీవుడ్కు తాకుతుందనడంలో సందేహం లేదు. చివరిగా ఈ సినిమా కృతి శెట్టికి మేక్ ఆర్ బ్రేక్ లాంటిదిగా చెప్పొచ్చు. సక్సెస్ అయితేనే ఆమెకు ఇండస్ట్రీలో మళ్లీ పూర్వ వైభవం వస్తుంది. మరి బేబమ్మ టైమ్ ఎలా ఉందో చూడాలి. అలాగే కోలీవుడ్ లో 'జెన్నీ' అనే మరో చిత్రంలోనూ నటిస్తోంది. కానీ ఈ సినిమా మొదలై నెలలు గడు స్తున్నా? మళ్లీ ఎలాంటి అప్ డేట్ లేదు. సినిమా ఉందా? రద్దయిందా? అన్న సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

# వెల్ నోన్ భామలు పెళ్లాడేదెప్పుడు?



వివాహం విషయంలో ఎవరి వ్యక్తిగత అభిప్రాయాలు వారివి. పెళ్లి చేసుకోవాలా? సింగిల్ లైఫ్ నే లీడ్ చేయాలా? అన్నది వారి ఇష్టాల మీదనే ఆధారపడి ఉంటుంది. కానీ ప్రతీ ఒక్కరి జీవితంలో పెళ్లి ఎప్పుడు అనే టాపిక్ సహజంగా తలెత్తుతుంది. హీరో అయినా? హీరోయిన్ అయినా? ఈ ప్రశ్న ఎదురవ్వక తప్పదు. అలాంటి కొంత మంది వెల్ నోన్ భామలు కొందరున్నారు. వారింకా సింగిల్ లైఫ్ నే లీడ్ చేస్తున్నారు. ఓసారి ఆ వివరాల్లోకి వెళ్తే తమన్నా భాటియా, అనుష్క శెట్టి, త్రిష కృష్ణన్, అంజలి , పూజా హెగ్డే టాలీవుడ్ లో ఎంత ఫేమస్ అయ్యారో చెప్పాల్సిన పనిలేదు. ప్రస్తుతం వారి తెలుగు లోయాక్టివ్ గా సినిమాలు చేస్తున్నారా? లేదా? అన్నది పక్కన బెడితే నిత్యం నెట్టింట మాత్రం వారి పెళ్లి టాపిక్ తెరపైకి వస్తూనే ఉంటుంది. ఈ భామలంతా దశాబ్దన్నర కాలంగా తమ నటనతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. అయితే వీరిలో చాలామంది ఇప్పటికే 35 ఏళ్ల వయసు దాటినప్పటికీ ఇంకా ధాంపత్య జీవితంలోకి అడుగు పెట్టలేదు. త్రిష అనుష్క శెట్టి తెలుగు, తమిళ చిత్రసీమలో దశాబ్దాలుగా అగ్ర తారలుగా కొనసాగుతున్నారు. కెరీర్ పరంగా ఎన్నో మైలురాళ్లను అధిగమించారు. అనుష్క 'బాహుబలి' సినిమాతోప్రపంచవ్యాప్త గుర్తింపు పొందింది. త్రిష తన గ్లామర్ , నటనతో ఇప్పటికీ యువ కథానాయికలకు గట్టి పోటీగా నిలుస్తుంది. ఈ క్రమంలో వారు ఎంచుకున్న వృత్తిపరమైన లక్ష్యాల కోసం చాలా కాలం పాటు వివాహాన్ని వాయిదా వేసారు. త్రిష కు ఓ బిజినెస్ మ్యాన్ తో నిశ్చితార్థం జరిగి మరీ క్యాన్సిల్ అయింది. అప్పటి నుంచి పెళ్లి అనే టాపిక్ అమ్మడి వద్ద రావడం లేదు. వచ్చినా పెళ్లి తప్పకుండా చేసుకుంటాననే సమాధానమే వస్తుంది. అనుష్క విషయంలో అదే సన్నివేశం. ఇద్దరికీ ఇప్పటికే 40 లు దాటేసాయి. అనుష్క వయసు 44 కాగా, త్రిష వయసు 42 ఏళ్లు. తమన్నా విషయానికి వస్తే ప్రస్తుతం కెరీర్ పరంగా చాలా బిజీగా ఉంది. ఇంకొన్నళ్ల పాటు అవకాశాల పరంగా ఎలాంటి ఢోకా లేదు. తెలుగులో అవకాశాలు తగ్గితే హిందీలో అక్కడా తగ్గితే తమిళ్ అంటూ ఏదో భాషలో పని చేస్తూనే ఉంది. అలాగే వ్యక్తిగత జీవితం గురించి పంచుకోవడానికి ఏమాత్రం సంకోచించడం లేదు. ఇటీవల కాలంలో తమన్నా బంధాల గురించి బహిరంగంగానే మాట్లాడుతోంది. వివాహం ఎప్పుడు అనే ప్రశ్నకు మాత్రం సమయం వచ్చినప్పుడు చెబుతానని సమాధానం ఇస్తోంది. కెరీర్ పీక్ స్టేజ్లో ఉన్నప్పుడు ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడం సాధారణమని వరోక్షంగా చెబుతుంటుంది. ఈ బ్యూటీ వయసు 36 ఏళ్లు. బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో కొన్నాళ్లు డేటింగ్ చేసింది. కానీ పెళ్లి వరకూ ఆ బంధాన్ని తీసు కెళ్లలేకపోయింది. అలాగే తెలుగు నటి అంజలి తమిళ సినిమాలతో బిజీగా ఉంది. ఈ బ్యూటీకి ప్రస్తుతం 39 లో ఉంది. ఇంకా పెళ్లి అనే మాట అమ్మడి నోట రావడం లేదు. ప్రేమ వ్యవహారాల్లో అమ్మడి పేరు వినిపించింది చాలా అరుదు. మరి అంటే అలాంటిది లేదని సమయం వచ్చినప్పుడు తప్పకుండా చేసుకుంటానేనే బధులిస్తుంది. మరో హీరోయిన్ ముంబై బ్యూటీ పూజాహెగ్డే వయసు 35 ఏళ్లు. ఈ బ్యూటీ నోట ఇంకా పెళ్లి అనే మాట రావడం లేదు.



# వైఫల్యమే ఉత్తమ గురువుగా నిర్దేశించుకున్న నటి!



సినీ పరిశ్రమలో అడుగుపెట్టిన ప్రతి నటికీ సక్సెస్ అనేది ఓ కల. వైఫల్యాలను స్వీకరించి వాటి నుంచి పాఠాలు నేర్చుకోవడం అనేది అంతకు మించిన మరో గొప్ప కళ. బాలీవుడ్ కథానాయిక కృతి సనన్ ఈ విషయంలో అందరికీ ఆదర్శంగా నిలుస్తుంది. తనకు ఎదురైన ప్రతి పరాజయాన్ని ఒక అపజయంగా కాకుండా తనను తాను మెరుగుప రుచుకునే ఒక ఉత్తమ గురువుగా భావిస్తూ ముందుకు సాగుతోంది. వృత్తిపరమైన ప్రయాణంలో కృతి సనన్ ఎప్పుడూ ఒకే పద్ధతికి పరిమితం కాలేదు. గ్లామర్ పాత్రల నుంచి నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రల వరకు ఆమె ఎంచుకున్న ప్రతి సినిమా ఒక ప్రయోగమే. ంటలవతీబితిబవఎవనిబి అయితే కొన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాలను అందుకోలేకపోయినప్పుడు ఆమె నిరాశకు గురికాకుండా ఆ వైఫల్యాల వెనుక ఉన్న కారణాలను విశ్లేషించుకుంటుందిట. ఒక నటిగా తనలో ఇంకా ఎలాంటి మార్పులు అవసరమో? తెలుసుకోవడానికి ఈ అనుభవాలే ఆమెకు దిశానిర్దేశం చేస్తాయంది. ప్రస్తుత తరం నటీమణులలో కృతి సనన్ ఎంతో పరిణతితో వ్యవహరిస్తుంది. ఒక సినిమా ఫ్లాప్ అయితే దాన్ని తన బాధ్యతగా స్వీకరిస్తానంది. తదుపరి ప్రాజెక్టులో తప్పులు జరగకుండా జాగ్రత్త తీసుకుంటానంటోంది. వైఫల్యం కలిగించే బాధను భరిస్తూనే దాని నుంచి వచ్చే పాఠాన్ని తన నటనలో ప్రతిబింబింపజేయడం అమ్మడి ప్రత్యేకతగా చెప్పుకొచ్చింది. అందుకే 'మిమి' వంటి చిత్రంలో అమ్మడిలో అసలైన నటిని ప్రేక్షకులకు పరిచయం చేసానంది. నటనలోనే కాకుండా కథల ఎంపికలో కూడా కృతి సనన్ వైఫల్యాల నుంచి నేర్చుకున్న పాఠాలు కెరీర్ ఎదుగుదలకు ఎంతో దోహదం చేసాయింది . పరాజయాలు ఎదురైనప్పుడు కెరీర్ పట్ల మరింత కఠినంగా నిర్ణయాత్మకంగా వ్యవహరిం చడం కృతి సనన్ శైలిగా చెప్పుకొచ్చింది. తనను తాను నమ్ముకుని ప్రతి వైఫల్యాన్ని ఒక మెట్టుగా మలుచు కుంటానంది. అంతటి ప్రతిభావంతురాలు కావడంతోనే జాతీయ ఉత్తమ నటిగా అవార్డు సైతం అందుకోగల్గింది. ఈ విషయంలో కృతి సనన్ ఎంతో మంది సీనియర్లను సైతం వెనక్కి నెట్టి రేసులో నిలిచింది. అమ్మడికి జాతీయ అవార్డు ఎంతో నిజాయితీగా వచ్చింది. ఆ రకంగా కృతి సనన్ నేటి తరం నటీమణులకు ఒక ప్రేరణగా నిలుస్తుంది. ప్రస్తుతం ఈ బ్యూటీ బాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. అలాగని అక్కడికే పరిమితం కాలేదు. ఇతర భాషల్లోనూ మంచి అవకాశాలు వస్తే సద్వినియోగం చేసుకుంటుంది. మహేష్ హీరోగా నటించిన 'వన్' సినిమాతో టాలీవుడ్ లోనూ లాంచ్ అయింది. అటుపై మరో రెండు ..మూడు తెలుగు సినిమాలు చేసింది. కానీ ఇక్కడ అనుకున్నంత గా సక్సెస్ అవ్వలేదు. దీంతో తిరిగి బాలీవుడ్ కి వెళ్లి అక్కడే నిలదొక్కుకుంది.






Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**